# గణేశ్ నిమజ్జనంపై చర్యలు తీసుకోండి


**- తాగి అసభ్యంగా రాకుండా చర్యలు - కమిషనర్‌కు ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ**

**హైదరాబాద్,సెప్టెంబర్11:** గణెష్ నిమిజ్జనంపై పోలీస్ కమిషనర్‌కు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ రాశారు. గత నిమజ్జన సమయంలో చాలామంది మద్యం సేవించి అసభ్యకరంగా ప్రవర్తించారని గుర్తుచేశారు. సోషల్ మీడియాలో ఆ వీడియోస్ వైరల్ కూడా అయ్యాయని తెలిపారు. గణెళిష్ నిమజ్జనం సమయంలో ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారిపైన చర్యలు తీసుకోవాలని కోరారు. గణెళిష్ నిమజ్జన సమయంలో ఎవరు కూడా మద్యం సేవించవద్దన్నారు. భక్తి భావంతో నిమజ్జనం చేయాలన్నారు. మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొన్న వారిపైన పోలీసులు చర్యలు తీసుకోవాలి అని ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖలో పేర్కొన్నారు. మరోవైపు.. ఖైరతాబాద్ బడా గణెళిషున్ని నిన్న (మంగళవారం) దర్శించుకున్న హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ప్రత్యేక పూజలు చేశారు.




గురువారం 12-9-2024 పేజీలు : 8


# పత్తి రైతుల్లో దిగుబడిపై దిగాలు



- వర్షాలకు చేలలో నిలిచిన వరదనీరు - మొక్కల్లో లోపించిన పెరుగుదల

**ఖమ్మం, సెప్టెంబరు 11:** ఆరుగాలం శ్రమించే రైతన్నకు ఏటేటా కష్టాలు తప్పడం లేదు. అతివృష్టి, అనావృష్టితో ఏటా ఏదో ఒక రూపంలో జిల్లా రైతాంగం అతలాకుతలమవుతోంది. ఏటేటా పంట సాగు ఖర్చులు పెరుగుతుండడం, గిట్టుబాటు ధర లభించకపోవడం రైతులకు మరో దెబ్బ. ఈ ఏడాది వానాకాలం సీజన్ ప్రారంభంలో రైతాంగానికి తీవ్రంగా నష్టం వాటిల్లింది. వర్షాకాలం ప్రారంభంలో సమయానికి వర్షాలు కురియక మొదటిసారి విత్తిన విత్తనాలు మొలకెత్తలేదు. మళ్లీ రెండోసారి విత్తనాలు నాటారు. అయితే జూలై చివరివారం నుంచి ఏకదాటిగా వర్షాలు కురుస్తునే ఉండటంతో పంటలో నీరు నిలిచి మొక్కల్లో ఎదుగుదల లోపించింది. జిల్లాలో వర్షాల కారణంగా సుమారు ఐదువేల ఎకరాలలో పత్తిపంటకు నష్టం వాటిల్లింది. వానకాలం సీజన్‌లో సుమారు 4.60లక్షల ఎకరాల్లో రైతులు జిల్లాలో వివిధ పంటలను సాగు చేస్తున్నారు. ఇందులో పత్తిపంటదే సింహభాగం. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పంట చేనులలో వరదనీరు నిల్వ ఉండి మొక్కలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అక్టోబరు, నవంబరు మాసాల్లో చేతికి రావాల్సిన పత్తిలో ఇంతవరకు ఆశించిన స్థాయిలో పూత, కాత లేదు.

**ఐదువేల ఎకరాల్లో దెబ్బతిన్న పత్తి..**

జిల్లా వ్యాప్తంగా వర్షాలకు ఐదువేల ఎకరాలలో పత్తి పంటకు నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనాలు వేశారు. కొన్ని మండ లాల్లో పంటలు నీటమునగగా నదిపరివాహక ప్రాంతాల్లోని పంటచేలల్లో ఇసుక మేటలు వేశాయి. వర్షాలతో పంటచేలలో నీరు నిలువ ఉండటంతో పంటలన్నీ జవుకుపట్టి మొక్కల ఎదుగుదల నిలిచిపోయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పత్తిపంట సాగుచేస్తున్న రైతాంగానికి కలుపు తీయడానికి కూడా వీలు లేకుండా వర్షాలు కురవడంతో ఏపుగా పెరిగిన కలుపుతో సైతం పంట ఎదుగుదల తగ్గిందని రైతులు వాపోతున్నారు.

**జిల్లాలో సాగు ఇలా..**

జిల్లాలో వానకాలం సీజన్‌లో 4.60లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతున్నాయి. ఇందులో 3.50లక్షల ఎకరాల్లో పత్తి, 59వేల ఎకరాల్లో వరి, 38వేల ఎకరాల్లో కంది, 680ఎకరాల్లో జొన్న, 1700 ఎకరాల్లో పెసర, 742ఎకరాల్లో మొక్కజొన్న, సోయబీన్ 6089 ఎకరాలు, మిరప 3173ఎకరాలు, వేరుశెనగ 178ఎకరాలు, ఆముదాలు 10ఎకరాలు, నువ్వులు 10ఎకరాలలో సాగు చేస్తున్నారు.

# పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

## - నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి



**తాడూరు/తిమ్మాజిపేట/తెలకపల్లి, సెప్టెంబరు 11 :** అర్హులైన ప్రతీ ఒక్క రికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నా రు. బుధవారం తాడూరు తహసీల్దార్ కార్యాలయ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మీసేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం తహ సీల్ ఆవరణలో 31 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను అందజేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ కార్యక్రమం ఇ ప్పటికే ప్రారంభమైందని, ఇప్పటివరకు రూ.రెండు లక్షలలోపు ఉన్న రైతులకు రుణమాఫీ జరిగిందని, మరికొద్దిరోజుల్లో ఆపై ఉన్న రైతులందరికీ రుణమాఫీ జరుగుతుందన్నారు. అనంతరం పీహెచ్‌సీని పరిశీలించారు. ఆసుపత్రి స్థితిగ తులపై ఆరా తీసి సమస్యల పరిష్కారం కోసం డీఎంహెచ్‌వోకు ఆదేశాలు జారీ చేశారు. ఆ తర్వాత గణనాథుని వద్ద జడ్పీటీసీ మాజీ సభ్యురాలు రోహి ణిగోవర్ధన్‌రెడ్డి దంపతులు ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నా రు. కార్యక్రమంలో విండో చైర్మన్ రాంచంద్రారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మహ మ్మద్‌ఆలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా, తిమ్మాజిపేటలోని రైతువేదికలో 31 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందించారు. తహసీల్దార్ జేకే.మోహన్, మండల రెవెన్యూ అధికారి రవి, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, నాయకులు పా ల్గొన్నారు. తెలకపల్లిలోని పరిషత్ కార్యాలయంలో 40 మందికి కల్యాణలక్ష్మీ చె క్కులను ఎమ్మెల్యే అందించారు. విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 17న తెలంగాణ విమోచన దినోత్సవం

**ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహణ**

**ప్రకటన విడుదల చేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్,సెప్టెంబర్11:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తామని ప్రకటన చేసింది. నిజాం రాజు కబంధ హస్తాల నుంచి తెలంగాణ రాష్ట్రానికి 1948 సెప్టెంబర్ 17వ తేదీన విమోచనం కలిగింది. ఆ రోజు నుంచి తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించేవారు. ఒక్కో ప్రభుత్వ హయాంలో ఒక్కో పేరుతో నిర్వహించేవారు. విలీనం అని ఒకరు, విమోచనం ఇంకొకరు.. విద్రోహ దినం అని రకరకాల పేర్లతో పిలిచే వారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమైక్యత దినోత్సవంగా నిర్వహించింది. ప్రజా పాలన దినోత్సవంగా 17వ తేదీన నిర్వహిస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటన చేసింది. ఆ రోజున మంత్రులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 32 జిల్లాల్లో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే నేతల పేర్లను విడుదల చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థల ఆఫీసులు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేయాలి. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

# మున్నేరు వరద బాధిత కళాకారులకు చేయూతు

### మాతృ నేలపై మానవత్వం చాటుకున్న అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు రమేష్ దంపతులు




**అక్షర విజేత ఖమ్మం :**–ఆపదలో ఆదుకున్న వారే నిజమైన స్నేహితులన్న సామెతకు నిలువుటద్దం ఈ కళాకారులకు చేయూత. కళాకారులుగా సుపరిచితులై, ఎన్టీఆర్ అభిమానిగా, కళాకారుడిగా మరణించిన ధరావత్ నరేష్, యాక్సిడెంట్ జరిగి బ్రెయిన్ సర్జరీ అయిన మరో రచయిత, కళాకారుడు రేలా నాగరాజు, మున్నేరు వరద ఉధృతిలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన గ్రానైట్ శిల్పి కళాకారుడు యన్నం ఉమేష్, వారి కుటుంబ సభ్యులకు ఆర్గాన్ యాడ్స్ అధినేత దండా లక్ష్మణరావు సహకారంతో అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు రమేష్ ఆయన భార్య శైలజతో కలసి 25వేల రూపాయలు, 5 వేల రూపాయల విలువ గల నిత్యావసర వస్తువులను అందజేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు రమేష్ మాట్లాడుతూ... కళాకారులుగా కలసి పనిచేసి వారు ఆపదలో ఉన్నప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసిగా ఈ నేల మీద తిరిగాను, ఇక్కడి గాలి నీరు సేవించాను. నాకు ప్రాణం పోసిన ఈ ప్రాంతం వాసులు ఆపదలో ఉంటే ఎలా మర్చిపోగలనని అన్నారు. మిమిక్రీ కళాకారుడుగా పేదరికం నుండి అనేక కష్ట నష్టాలు చవిచూసి అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, ఇతర దేశాలలో మిమిక్రీ కళాకారుడుగా మంచి పేరు తెచ్చుకున్నానన్నారు. అమెరికాలోని 'సతీష్ దబ్బా' ద్వారా సహాయం అందించేందుకు వచ్చానన్నారు. మున్నేరు వరద బీభత్సానికి అనేకమంది నిరాశ్రయులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్నేరు ఖమ్మం మీద పగ పట్టిందా అని చమత్కరించారు.

**మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలో నిత్యావసర సరుకుల పంపిణీ**

మెఫీ మానసిక వికలాంగుల కేంద్రంలోని 33మంది మానసిక వికలాంగులకు 5 వేలు విలువ చేసే నిత్యావసర సరుకులను మిమిక్రీ రమేష్, ఆయన భార్య శైలజ, దండా లక్ష్మణ్ రావు లు కలసి పంపిణీ చేశారు.

# 24 గంటల్లో క్లైయిమ్స్ (వాహన బీమా )సెట్టిల్

### ప్రజల వద్దకు( భీమా) పాలన

### వరద బాధిత వాహన దారులకు దిన్యూ ఇండియా అసురెన్స్ కంపెనీ చేయూత

**అక్షర విజేత ఖమ్మం:**–వరదల ప్రభావానికి భారీగా నష్టపోయిన వాహనదారులకు 24 గంటల్లో క్లైయిమ్స్ సెట్టిల్ చేసి బాధితులకు ది న్యూ ఇండియా అస్సూరెన్స్ కంపెనీ చేయూత అందించింది. వరదలు వల్ల వాహనాలు కొట్టుకుపోవడం, నీళ్లలో తడిసి పనిచేయకుండా తీవ్ర నష్టానికి గురి కావటం వంటి బాధ్యతలకు ది న్యూ ఇండియా అస్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ముందుకొచ్చి బాధితులు ఉంటున్న ప్రాంతంలోనే క్లైయిమ్స్ సెటిల్ చేయటం విశేషం. అందులో భాగంగా లారీ ఓనర్స్ కి స్వయం గా లారీ ఆఫీసు వెళ్లి క్లైయిమ్స్ అక్కడే క్లైయిమ్స్ సెటిల్స్ చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వ రంగ సంస్థ అయిన ది న్యూ ఇండియా అస్సూరెన్స్ కంపెనీ ఇలా బాధితుల వద్దకే వచ్చి నష్టపరిహారాన్ని అందచేయడం పాలసీ హెూల్డర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఖమ్మం క్లైయిమ్స్ హబ్ ఇన్చార్జి హేమలత, రోషన్ బాబు, రమేష్, నరేష్ తదితరులు క్లెయిమ్లు



సెటిల్ చేయడం, పాలసీదారులకు జరిగిన నష్టాన్ని పూడ్చడంలో సహాయ పడ్డారు. వరదల వల్ల నష్టపోయిన వాహనదారులు ఎవరైనా ఉంటే తక్షణమే 98491 99191 నెంబర్ ను సంప్రదించాలని హేమలత విజ్ఞప్తి చేశారు.

## సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన



**అక్షర విజేత అయిజ :** అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండలం లో టీ టీ దొడ్డి ఉత్తనూర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే విజయుడు చేతుల మీదుగా సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను భోజనం అందించాలి

### అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**అక్షర విజేత అయిజ:** అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం లోని టీటీ దొడ్డి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే విజయుడు అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. పాఠశాల లోని ప్రతి తరగతి గదిని సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను ఎమ్మెల్యే విజయుడు పరీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే ఉపాధ్యాయులను ఉద్దేశించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు పౌష్టిక ఆహారంతో కూడిన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే విజయుడు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఎంఎస్ ఐకార్ అగ్రికల్చర్ పరీక్ష విభాగంలో 383 ర్యాంక్ తో మెరిసిన ఆణిముత్యం ఎస్ రుబిక

### హర్షం వ్యక్తం చేసిన అమరవాయి గ్రామ ప్రజలు



**అక్షర విజేత మల్దకల్ :** తల్లిదండ్రుల కష్టానికి ఇలాంటి ఫలితాలే కదా వారి కళలకు ప్రగతికి సోపానాలు జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గం మల్దకల్ మండలం పరిధిలోని అమరవాయి గ్రామంలో ఎస్.గోకారన్న సువార్తమ్మ దంపతుల తనయురాలు ఎస్.రుబిక జాతీయ స్థాయిలో నిర్వహించిన ఐకార్ ఫుడ్ సైన్స్ టెక్నాలజీ విభాగంలో జాతీయ స్థాయిలో 383ర్యాంక్ సాధించగా,కేటగిరి విభాగంలో 48 ర్యాంక్ 2024–2025 అకాడమిక్ సంవత్సరం సాధించింది. ఈ విధంగా జాతీయ స్థాయిలో అగ్రికల్చర్ విభాగంలో అతున్నతమైన ఫలితాన్ని సాధించిన ఎస్.రుబిక ను తల్లిదండ్రులు గోకరన్న సువార్తమ్మ అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఎస్.రుబిక మీడియాతో మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని వమ్ము చేయకుండా వారు కన్న కళలను తీరుస్తూ,అగ్రికల్చర్ విభాగంలో గొప్ప ఆఫీసర్ గా ఉద్యోగం పొంది మాలాంటి పేదరికం లో ఉన్న రైతులకు వ్యవసాయ పరంగా మెళకువలు, సూచనలు అందిస్తూ,రైతన్న కుటుంబాలలో ఆనందం చూడాలన్నదే నా లక్ష్యం అని అన్నారు. అదేవిధంగా గ్రామ ప్రజలు విద్యార్థిని ఎస్.రుబిక ను అభినందిస్తూ,విద్యాపరంగా భవిష్యత్తు లో మరెంతో ఉన్నత శిఖరాలను అధిరోహించి గొప్ప స్థాయిలో నిలవాలని దీవించారు. తల్లిదండ్రులు పిల్లల చదువులకై వారి ఉన్నత శిఖరాల ఉజ్వల భవిష్యత్తుకై ఎన్నో రకాలుగా ఆర్థిక ఒడిదుడుకులను ఎదుర్కొని పిల్లల జీవితాల్లో మాలాంటి కష్టం మా పిల్లలు పడకూడదనే గొప్ప సంకల్పం మరెందరికో ఆదర్శం అనే చెప్పుకొచ్చారు.

## వద్ద ఎగ్జిట్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి

### సిపిఐ నేత మారిశెట్టి వెంకటేశ్వరరావు డిమాండ్



**అక్షర విజేత నేలకొండపల్లి :** ఖమ్మం నుండి కోదాడ వెళ్ళే నేషనల్ హైవే రోడ్డు కి ఎంతో ప్రాముఖ్యత కలిగిన నేలకొండపల్లి వద్ద ఎగ్జిట్ ఏర్పాటు చేయకపోవడం ఎంత వరకు సమంజసమని నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి నేషనల్ హైవే అధికారులను ప్రశ్నించారు. నేలకొండపల్లి నుండి ఖమ్మం వెళ్ళే వాహనదారులు హైవే ఎక్కాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. నేలకొండపల్లి వద్ద వెంటనే ఎగ్జిట్ ఏర్పాటు చేయుటకు పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి వెంటనే ఎగ్జిట్ ఏర్పాటు చేయించాలని మారిశెట్టి వెంకటేశ్వరరావు కోరారు. నేషనల్ హైవే అధికారులు నేషనల్ హైవే రోడ్డు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. భక్త రామదాసు పుట్టిన నేలకొండపల్లికి నేషనల్ అధికారులు ఎగ్జిట్ ఇవ్వకపోవడం ఏమిటని అన్నారు.

## గణనాధుని ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే :మట్టా



**అక్షర విజేత /సత్తుపల్లి :** గణేష్ నవరాత్రులలో భాగంగా ద్వారకపురి 6వ రోడ్లో కొలువైయున్న ద్వారకా వినాయక సన్నిధానంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అన్నదాన దాతలు చావల రామకృష్ణ, జయలక్ష్మి దంపతులను కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సలీమా ఖాతున్ గఫార్,గాదె నాగు అరుణ, తోట శరణ్, ఎలుబాక రమేష్ జ్యోతి, మానుకోట ప్రసాద్, శర్మ, సోమిశెట్టి శ్రీధర్, నాగేంద్ర చారి, హేమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 5 నెలల బకాయి జీతాలు చెల్లించాలి

### 26 వేల రూ.ల కనీస వేతనం చెల్లించాలి - ఏఐటీయూసీ డిమాండ్

### పేట జిల్లా ఆసుపత్రి ముందు కార్మికుల నిరసన




**అక్షర విజేత /మరికల్:** ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఆసుపత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ తదితర సిబ్బందికి సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం 26 వేల రూ,ల కనీస వేతనం చెల్లించాలని, నారాయణపేట జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న పేషంట్ కేర్, శానిటేషన్, సెక్యూరిటీ, సూపర్వైజర్ సిబ్బందికి గత 5 నెలలుగా పెండింగ్ లో ఉన్న బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా కార్యదర్శి కొండన్న డిమాండ్ చేశారు. ఎఐటియుసి రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా ఆసుపత్రి ముందు ఏఐటీయూసి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి సూపరింటెండెంట్ గారికి వేతనాల విషయమై వినతి పత్రం అందించారు.ఇచ్చే అరకొర వేతనాలు కూడా ప్రతి నెలా చెల్లించకుండా 5,6 నెలలకు ఒకసారి చెల్లిస్తే అప్పులు చేసుకొని కార్మికులు ఎట్లా బతుకుతారని ఆయన ప్రశ్నించారు.ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న 5 నెలల బకాయి వేతనాల ను వెంటనే చెల్లించాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హెచ్ ఓ) భారత ప్రభుత్వ ఆరోగ్య శాఖ (ఐ హెచ్ ఓ) సూచనల మేరకు సుప్రీంకోర్టు ఆదేశాల కు అనుగుణంగా 26 వేల రూపాయల కనీస వేతనం చెల్లించాలని కొండన్న డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ తో పాటు యూనియన్ సభ్యులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పీస్ ఏంజెల్ హై స్కూల్ నందు భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం





**అక్షర విజేత /మరికల్:** నారాయణ పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని పీస్ ఏంజెల్ హై స్కూలు ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ విషయమై మరికల్ ప్రాధన కూడలి వద్ద బుధవారం రోజు విద్యార్థులు చక్కగా కోలాటం,ఆట పాటలు ఎంతో చక్కగా చేశారు.ఈ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి,ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం,పీస్ ఏంజెల్ పాఠశాల కరస్పాండెంట్ కె.మల్లేష్, డైరెక్టర్ కె.తిరుపతయ్య, ప్రిన్సిపల్ రఘు జీవన్, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్థివ దేహం దానం



**అక్షర విజేత / సత్తుపల్లి** – సత్తుపల్లి పట్టణం జలగంనగర్ కి చెందిన సత్తెనపల్లి వీరభద్రా చారి మంగళవారం అనారోగ్యంతో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో మృతి చెందగా బంధువుల కడసారి చూపునకు ఆయన నివాసానికి తీసుకొచ్చి ఉంచి అనంతరం మంగళవారం అర్థరాత్రి స్వచ్ఛందంగా భార్య శేష కుమారి, కూతుర్లు రామదుగు అరుణకుమారి, సత్తెనపల్లి సుశీల, ఆదిమూలం సుగుణ వీరభద్రాచారి పార్థివ దేహాన్ని ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు దానం ఇచ్చారు. మరణించిన తర్వాత కాల్చడం పూడ్చడం కన్నా మెడికల్ కళాశాలకు దానం ఇవ్వడం వల్ల ఎంతోమంది వైద్య విద్యార్థులకు ప్రయోజనం చేకూరి సమాజానికి ఉపయోగపడుతుందని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎనాటమీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ దాసరి చంద్ర ప్రియ, డాక్టర్ అశోక్ కుటుంబ సభ్యులకు తెలిపి వారిని అభినందించారు. సత్తుపల్లి లయన్స్ క్లబ్, ఖమ్మం నేత్ర నిధి బృందం చిలుకపాటి హనుమంతరావు, పగడాల నాగేశ్వరావు,హరి ప్రసాద్, నాగేశ్వర్రావు, జలగంనగర్ వాసులు వారిని అభినందించారు.

## ఎస్సి వర్గీకరణ విజయోత్సవ సభ కరపత్రాలు విడుదల

### టిఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి బాలరాజ్ మాదిగ



**అక్షర విజేత / మరికల్ / ధన్వాడ:** రాష్ట్ర కార్యదర్శి జోగు రామస్వామి మాదిగ ఆధ్వర్యంలో తేది 11/09/2024నాడు ధన్వాడ మండలం గునుముక్ల గ్రామంలో.రాష్ట్ర విజయోత్సవ సభ కరపత్రాలు విడుదల చేశారు.మూడు దశాబ్దాల సుదీర్ఘ సామాజిక ఉద్యమానికి అలుపెరుగని పోరాటానికి సామాజిక న్యాయం ఉంది అని సామాజిక న్యాయం అమలు కావాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పును స్వాగతిస్తూ ఎస్ సి వర్గీకరణ విజయోత్సవ సభ : తేది 21/09/2024, సమయం :11:30 నిమిషాలకు ఉదయంస్థలం: సూర్యచంద్ర కన్వెన్షన్ హాల్ మరికల్ మండల కేంద్రంలో, నిర్వహించడం జరుగుతుంది.కావున మంది పల్లి గ్రామము నుండి మాదిగలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సభకు ముఖ్య అతిథులుగా టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు సిరిసనోల్ల బాల్ రాజు మాదిగ గారు పాల్గొందురు.ఈ కార్యక్రమంలో TMRPS నాయకులు సీమ మాసన్న సీమ రాఘవేందర్ సీమ బాలకృష్ణ గుండు నరసింహ వెంకట్ రాములు రాజు కథలప్ప చంద్రయ్య బాలయ్య సతీష్ కే రాజు నాగేషు రాములు.తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ వాడ వినాయక కమిటీకి లడ్డు డబ్బుల వితరణ



**అక్షర విజేత, మరికల్.:** నారాయణ పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని హనుమాన్ వాడ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత సంవత్సరం నిర్వహించిన లడ్డు వేలం పాటలో పోటీపడి దక్కించుకున్న వారం వడ్డీ నర్సింలు 75 వేల రూపాయలకు సొంతం చేసుకోవడం జరిగింది. ఆ మొత్తం డబ్బులను ఈరోజు హనుమాన్ వాడ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ విషయమై కమిటీ సభ్యులు వారికి శాలువాతో సన్మానించి వారి కుటుంబ సభ్యులకు ఆ విఘ్నేశ్వరుడు క్షేమాం, స్థైర్యం ,ధైర్య, ఆయురారోగ్యాలు, సిద్ధించేలా చేయాలనిసుఖసంతోషాలు చేకూర్చాలనిమనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వారం వడ్డి నర్సింలు,హన్మిరెడ్డి, ట్రైసన్ రఘు,టింకుగౌడ, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



**అక్షర విజేత ఎర్రుపాలెం:** ముఖ్య మంత్రి సహాయనిధి నుండి ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు కృషితో మంజూరైన చెక్కులను స్థానిక కాంగ్రెస్ మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధా కర్ రెడ్డి లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. మొత్తం రూ. 7,38,500 మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు పార్టీ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో టి పి సి సి శీలం ప్రతాపరెడ్డి, ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, మీడియ ఇన్చార్జి మల్లెల లక్ష్మణరావు, సీనియర్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు, కడియం శ్రీనివాసరావు,అనురాధ, షేక్ ఇస్మాయిల్,కంచర్ల వెంకట నరసయ్య, బాబురావు, సగ్గుర్తి వెంకటనారాయణ,పురుషోత్తం రాజు,తదితరులు పాల్గొన్నారు

## వరద బాధితులకు బిజెపి చేయూత



**అక్షర విజేత ఎర్రుపాలెం:** భారీ వర్షాలకు అతల కుతులమై పలు ఇబ్బందులు పడుతున్న వరద బాధితులకు భారతీయ జనతా పార్టీ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగవరపు కిషన్ రెడ్డి సహకారంతో ఖమ్మం జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరావు ఆధ్వర్యంలోపార్టీ తరఫున స్థానిక ఎస్సీ కాలనీలో బుధవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం ఎస్సీ కాలనీలో బిజెపి పార్టీ ఆదేశాల మేరకు సుమారు 50 మంది నిరుపేదలకు బియ్యం, పప్పు,చింతపండు,సబ్బులు, రగ్గులు మొదలగు సరుకులను వరద బాధిత కుటుంబాలకు మండల అధ్యక్షులు నూతక్కి నరసింహారావు తోడ్పడుతో దేవరకొండ కోటేశ్వరావు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకునేందుకు బిజెపి పార్టీ ముందు ఉంటుందని ప్రజలు ఎవరు అధైర్య పడవద్దనీ ఆయన బాధితులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వేల్పుల మోహన్ రావు, దేవరకొండ భూషణం, మీసాల వెంకయ్య,కందుకూరి కృష్ణయ్య బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత

### -మరికల్ ఎస్ఐ కె.మురళీ



**అక్షర విజేత / మరికల్ :**మరికల్ మండల కేంద్రంలోని అశోక్ నగర్ కు చెందిన ఇంద్రజ అనే మహిళ చుట్టుపక్కల గ్రామాల నుండి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని సేకరించి ఎక్కువ ధరకు అమ్మడానికి కన్మనూర్ గ్రామంలోని ఒక ఇంటిలో రేషన్ బియ్యాన్ని డంపు చేయడం జరిగింది. పక్కా సమాచారంతో మరికల్ ఎస్సై మురళి, పోలీస్ సిబ్బంది దాడులు నిర్వహించి 17.80 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి డిటి గారి పంచనామ అనంతరం ఇంద్రజ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మురళీ తెలిపారు. మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్మడానికి చూస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ గారు హెచ్చరించారు.

## భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనం

### -ధ్రువ యంగ్ స్టార్ యూత్ ధన్వాడ ఆధ్వర్యంలో



**(అక్షర విజేత ) ధన్వాడ:** నారాయణ పేట జిల్లా ధన్వాడ మండలంలో ధ్రువ యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నిమజ్జనం కార్యక్రమం లో భక్తిశ్రద్ధలతో భజన కీర్తనలతో సీదా సాదా గా నిర్వహించారు, ఈ భజన కీర్తనలు ధన్వాడ గ్రామ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ధృవ యంగ్ స్టార్ యూత్ వినాయక కమిటీ మరియు గ్రామ యువకులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం కోసం స్థలాలను పరిశీలించిన ఖమ్మం సిపి సునీల్ దత్



**అక్షర విజేత ఖమ్మం:-**వినాయకుని నిమజ్జనం వేడుకలను ప్రశాంతంగా చేసుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులకు సిపి సునీల్ దత్ సూచించారు. ఈరోజు ఖమ్మం కాల్వొడ్డులోని వినాయక నిమజ్జన స్థలాలను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్యతో కలిసి సునీల్ దత్ పరిశీలించారు. నిమజ్జనం రద్దీని తట్టుకోవటానికి క్రేన్లు బ్లడ్ లైట్లు వాహన దారి మార్గాలు బార్కేళ్లు మొదలగు భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఎపిజివిబి ప్యానల్ అడ్వకేట్‌గా రఘువీర్ యాదవ్



**అక్షర విజేత , మరికల్:** నారాయణపేట ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ప్యానల్ అడ్వకేట్ గా సీనియర్ న్యాయవాది జి.రఘువీర్ యాదవ్ ఆబ్యాంక్ నియమించింది. అట్టి నియామక పత్రాన్ని మహబూబ్నగర్ పట్టణంలో రీజనల్ మేనేజర్ ఆఫీస్ లో ఆర్ ఎం శ్రీ రవి కిషోర్ రెడ్డి చేతుల మీద అపాయింట్మెంట్ ఆర్డర్ ను తీసుకున్నారు. ఇప్పటికే బ్యాంకు పైన అడ్వకేట్ గా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ,బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వాళ్లకు సేవలందిస్తున్నారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం అధ్యక్షులు డా.బొలికొండకుమాతృవియోగం

### -నివాళులర్పించిన ఎంపీ రామ సహాయం, పలువురు ప్రముఖులు



**అక్షర విజేత ఖమ్మం :-**లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావుకు మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి రమణమ్మ(81) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. స్థానిక శ్రీరక్ష ఆసుపత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆమెకు ముగ్గురు కుమార్తెలు కుమారుడు ఉన్నారు. ఆమె మృతదేహాన్ని శ్రీనివాసరావు నివాసం ఉంటున్న శ్రీదేవి ఆసుపత్రికి తరలించారు.రమణమ్మకు ఎంపీతో పాటు పలువురు ప్రముఖుల నివాళులురమణమ్మ మృతి చెందిన వార్త తెలుసుకొని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ నగర మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ పాపాలాల్ లు స్థానిక శ్రీదేవి ఆసుపత్రికి వచ్చి రమణమ్మ పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు విక్రం, సిపిఐ ఎంఎల్ (మాస్ లైన్)రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, జిల్లా కార్యదర్శి గోగినేని వెంకటేశ్వర్లు, నాయకులు అశోక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, పొట్లపల్లి శేషగిరిరావు, బిజెపి జిల్లా నాయకులు అనంతు ఉపేందర్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, నాయకులు మార్కం లింగయ్య గౌడ్ టి ఆర్ ఎస్ నాయకులు కాసాని నాగేశ్వరరావు, హార్వెస్ట్ విద్యాసంస్థ అధినేత రవి మారుతి, ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం నాయకులు ఉడుగు వెంకటేశ్వర్లు, ప్రముఖ కవి సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన నరసయ్య, గోపా జిల్లా అధ్యక్షులు బుడిగె శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు అమరగాని వెంకన్న గౌడ్, జేఏసీ నాయకులు బిచ్చల తిరుమల రావు నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీధర్ గౌడ్, డాక్టర్ వై రవీంద్రనాథ్, డాక్టర్ సతీష్ చౌదరి, డాక్టర్ నారగాని రాంప్రసాద్ గౌడ్, డాక్టర్ పొట్లపల్లి కిషోర్ గౌడ్, తదితరులు రమణమ్మ మృతదేహంపై పూలు వేసి, నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం జరిగిన రమణమ్మ అంతిమయాత్రలో గౌడ సంఘ నాయకులు తొలుపునూరి దానయ్య పోతకాని కృష్ణారావు గౌడ్, ఊడుగు శ్రీనివాసరావు గౌడ్, కుమిలి శ్రీనివాసరావు గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, మిత్రులు బంధువులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవసేవే మాధవసేవ అంటున్న ఎన్ఆర్ఐ భాగం రాకేష్

### భాగం పౌండేషన్ ఆధ్వర్యంలో ఆదరణ ఫౌండేషన్ కు ఫ్యాన్లు వితరణ- భాగం ఫౌండేషన్ ద్వారా నిర్విరామంగా సేవ కార్యక్రమాలు



**అక్షర విజేత** : మానవసేవే మాధవసేవ అన్న సూక్తిని నిజం చేస్తూ పేద ప్రజలకు సేవ చేయాలని,భాగం ఫౌండేషన్ ను స్థాపించి, తమ ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి సహాయం అందిస్తూ, గత కొన్ని సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ భాగం ఫౌండేషన్ నిర్వాహకులు ఎన్నారై భాగం రాకేష్ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. చదువులో రాణిస్తున్న విద్యార్థులు లకు, ప్రోత్సాహం అందించడం,కరోన సమయంలో ఎంతోమందికి సరుకులు పంపిణీ చేయడం, అనారోగ్యంతో ఉన్న పలు పేదవారికి ఆర్థిక సహాయం అందించడం, అన్ని మతాలకు చెందిన దేవాలయాలకు తమ వంతు సహాయం అందించడం తో పాటు దీనస్థితిలో ఉన్న వృద్ధుల కోసం ఏర్పాటుచేసిన వృద్ధాశ్రమాలకు పలురకాలుగా సహాయం అందిస్తూ తమ సేవలను కొనసాగిస్తున్నారు. వారు అందిస్తున్న సేవల్లో భాగంగా బుధవారం మధిర పట్టణంలో ఉన్న ఆదరణ వృద్ధాశ్రమానికి భాగం రాకేష్ ,రాధాకృష్ణ ల చేతుల మీదుగా ఫ్యాన్లను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా భాగం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు భాగం రాకేష్ మాట్లాడుతూ భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరంతరంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇతరులకు సహాయం చేయటం అలవాటు చేసుకోవాలని, నోరులేని జంతువుల సైతం పక్క వాటికి కష్టం వస్తే తమ వంతు సహాయం చేస్తాయని, ఒమానవుడిగా జన్మించిన మనం తోటి మనిషికి సహాయపడే గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో రామిశెట్టి రవి, వొడ్డెబోయిన ఉపేంద్ర పాల్గొన్నారు

## గవర్నమెంట్ హాస్పిటల్స్ గోడకు సిగ్నల్ దగ్గర ప్రయాణికులు నిలబడే చోటు కబ్జా

**అక్షర విజేత గద్వాల టౌన్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గవర్నమెంట్ హాస్పిటల్ నందు మున్సిపల్ చైర్మన్,మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి గద్వాల పురపాలక సంఘంగద్వాల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పటల్ ముందు ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర ప్రయాణికులు నిలబడే స్థలం లో రాత్రికి రాత్రే అక్రమంగా గుడిసె వెలిసింది ప్రయాణికులు కూర్చునేందుకు ఆల్రెడీ అక్కడ దాతల సహకారంతో బెంచ్ వేయించడం జరిగింది. మరికొన్ని బెంచీలు వేయించే ఆలోచన ఉన్న స్థలంలో అక్రమంగా గుర్తు తెలియని వ్యక్తులు గుడిసెను వేసి స్థలాన్ని కబ్జ చేశారు.స్థలాన్ని కబ్జర్వ్ చేసిన వ్యక్తులపై చర్యలు చేపట్టి అట్టి గుడిసెను తొలగించి అట్టి ప్రయాణికులు నిలబడే స్థలాన్ని కాపాడాలని మున్సిపల్ చైర్మన్ మరియు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ప్రజలు కోరుతున్నారు.



## గద్వాల బీచుపల్లి,అగ్రహారంలలో గణేష్ నిమజ్జనం ప్రాంతంను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**అక్షర విజేత గద్వాల్ టౌన్:** బీచుపల్లి,నది అగ్రహారంల లో గణేష్ నిమజ్జనం ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు,ఐపీఎస్ ఐదవ రోజు నుండి గణేష్ నిమజ్జనం జరుగుటకు ఎక్కువ అవకాశం ఉన్నందున జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు, ఐపిఎస్ జిల్లా లో పెద్ద ఎత్తున గణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతం అయిన బీచుపల్లి దగ్గర కృష్ణ నదిలో నిమజ్జన ప్రదేశంను,మరియు గద్వాల్ దగ్గర నది అగ్రహారం ప్రాంతాలను పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసిన భద్రత చర్యలను పోలీస్ బందోబస్తు ను పర్యవేక్షించారు.క్రేన్స్ ఏర్పాటు చేసిన స్థలాన్ని పరిశీలించారు,నది ప్రవాహానికి దగ్గరలో భద్రత కోసం, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఏర్పాటు చేసిన బారికేట్స్ నీ పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు,నదిలో నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఏర్పాటు చేసిన గజ ఈతగాళ్ల తో ఎస్పీ మాట్లాడారు నదిలో నీటి ప్రవాహం ఎంతవరకు రావచ్చు,ప్రస్తుత నీటి మట్టం,వారు ఎలాంటి ఏర్పట్లు చేసుకున్నారు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు .అలాగే ఫైర్ సిబ్బంది ఏర్పాటు చేసుకున్న సదుపాయాలను ఎస్పీ కి వివరించారు.నిమజ్జన పాయింట్ దగ్గర మెడికల్ ఎమర్జెన్సీ సదుపాయాన్ని కూడా సంబంధిత అధికారులతో ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.బీచుపల్లి దగ్గర ఇప్పటి వరకు ఎన్ని విగ్రహాలు నిమజ్జన అయ్యివి,ఇతర జిల్లాల నుండి ఎన్ని విగ్రహాలు వచ్చాయి ఇంకా ఎన్ని రావచ్చు,మన జిల్లా నుండి ఎన్ని వచ్చాయి,తదితర వివరాలను అలంపూర్ సి ఐ రవి బాబు ఎస్పీ కి వివరించారు అనంతరం అయా శాఖల అధికారుల సమన్వయంతో గణేష్ నిమజ్జనం కి ఎలాంటి ఇబ్బందులు ఆటంకాలు లేకుండా శాంతియుతంగా జరిగేలా చూడాలని అలంపూర్ సి ఐ కి ఎస్పీ సూచించారు ఈ కార్యక్రమంలో డి ఎస్పీ శ్రీ కె సత్యనారాయణ అలంపూర్ సిఐ రవి బాబు గద్వాల్ సిఐ నాగేశ్వర రెడ్డి,గద్వాల్ ఎస్సై శ్రీనివాస్,ఇటిక్యాల ఎస్సై వెంకటేష్, బీచుపల్లి సెక్రటరీ,ఫైర్ సిబ్బంది, గజ ఇతగాళ్ళు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గజానన మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించిన



అక్షర విజేత గద్వాల టౌన్: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ గద్వాల జిల్లా కేంద్రంలోని 7వ,వార్డు దౌదర్ పల్లి బేడ బుడగ జంగాల టౌన్ యూత్ అధ్యక్షుడు బాలరంగడు ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక పూజలో జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ తో పాటు పెద్దొడ్డి రామకృష్ణ,అమరవాయి కృష్ణారెడ్డి, మధుబాబు,గోపాల్ వెంకటరమణారెడ్డి,పాల్గొని వినాయకుడిని దర్శించుకున్నారు ముందుగా స్వామి వారికీ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదలు స్వీకరించి గణపతి ఆశీస్సులు పొందటం జరిగింది.అనంతరం నిర్వహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగాల టౌన్ యూత్ అధ్యక్షుడు బాలరంగడు తో పాటు సుధాకర్,బాలమది,మధు,గోవింద్, విజయ్,సామల్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగులోనే జాతీయ గిరిజన వర్సిటీ

### - రామప్ప దేవాలయానికి పెరగనున్న ప్రాధాన్యం - మంత్రి సీతక్క వెల్లడి

**హైదరాబాద్,సెప్టెంబర్11:** ఎంతో చారిత్రక ప్రాధాన్యం ఉన్న ములుగులో గిరిజన వర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. రామప్ప దేవాలయానికి గొప్ప చరిత్ర ఉందని మంత్రి సీతక్క అన్నారు. ఇవాళ ఆమె మాట్లాడుతూ.. అందుకే ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించిందని, తెలంగాణలో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన ఏకైక కట్టడం రామప్ప దేవాలయమన్నారు సీతక్క. అందుకే రామప్ప కీర్తిని చాటేలా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, అన్ని శాఖలు సమన్వయంతో గడువులోపు పనులు పూర్తి చేయాలన్నారు. పనుల్లో అలసత్వం వహిస్తే చరిత్ర, ప్రజలు క్షమించరని, రామప్ప చుట్టుపక్కల ఎన్నో చారిత్రక ప్రాంతాలు, టూరిజం కేంద్రాలున్నాయన్నారు మంత్రి సీతక్క. లక్నవరం, బొగత, సమ్మక్క సారలమ్మ దేవాలయం వంటి ఎన్నో చారిత్రక ప్రాంతాలు ములుగులో ఉన్నాయని, అక్కడ కేంద్రీయ గిరిజ యూనివర్సిటీ కాబోతోందన్నారు మంత్రి సీతక్క. అందుకే రామప్ప చుట్టుపక్కల సహజత్వాన్ని కాపాడుకుంటూనే అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, రామప్ప వారసత్వ సంపద గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు ప్రపంచ దేశాలకు చాటి చెప్పే యజ్ఞం లో అన్ని శాఖలు భాగస్వామ్యం కావాలన్నారు మంత్రి సీతక్క. ఎక్కడ లోపల జరగకుండా అభివృద్ధి పనులు జరగాలని, అభివృద్ధి పనుల్లో ఎలాంటి సమస్యలు ఎదురైనా నా దృష్టికి తీసుకురావాలని ఆమె అన్నారు. సీతక్క ఎల్లపుడూ అందుబా టులోనే ఉంటారని, మంత్రి హోదాల్లో వున్నంత మాత్రానా దూరం అయినట్లు కాదన్నారు మంత్రి సీతక్క. ఈ సమస్య వచ్చినా సంప్రదించ వచ్చని, రామప్ప దేవాలయంతో పాటు, రామప్ప చెరువు, ఆ చుట్టు పక్క ప్రాంతాల ను అభివృద్ధి చేసుకోవాలన్నారు. రామప్ప చెరువు, దేవాలయంకి ఆటంకం కలిగించే అభివృద్ధి పనులకు అనుమతులు ఇవ్వమన్నారు మంత్రి సీతక్క.

## అంగరంగ వైభవంగా వినాయక ఉత్సవాలు జరుపుకుంటున్న కుర్వ గేరి మల్లికార్జున యువజన సంఘం



**అక్షర విజేత/మరికల్ :**నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో కుర్వ గేరి శ్రీ మల్లికార్జున యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుం టున్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు వినాయకుని వద్ద నిర్వహించడం జరుగుతుంది. రాత్రి సమయంలో వినా యకుని వద్ద మహిళలు, పిల్లలు, యువకులు భక్తిశ్రద్ధలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ంది. ఈ కార్యక్రమంలో మల్లికార్జున యువజన సంఘం కమిటీ అధ్యక్షుడు కస్పె నాగరాజు, ప్రకాష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి ప్లాంట్‌లో కాపర్ వైర్ చోరీ

### చోరీ గ్యాంగ్‌ను పట్టుకున్న పోలీసులు

మిర్యాలగూడ,సెప్టెంబర్11: యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో కాపర్ చోరీ చేసి పాత ఇనుము వ్యాపారులకు విక్రయిస్తున్న గ్యాంగ్‌ను పోలీసులు అరెస్ట్‌చేశారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ఏర్పాటుచేసిన ప్రెస్?మీట్?లో ఎస్పీ శరత్‌చంద్ర పవార్ వివరాలు వెల్లడించారు. నిందితులు దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద యాదాద్రి పవర్ ఎ÷-లాంట్‌లోని బీహెచ్‌ఈఎల్ కంపెనీకి చెందిన అన్లోడ్ చేసినటువంటి స్టోర్ యాడ్ కాపర్ వస్తువులను దొంగిలించి నిర్మానుష్య ప్రాంతంలో దాచి పెట్టేవారు. ఆ తర్వాత మిర్యాలగూడలోని పాత ఇనుము షాపులో కోట్లలో అమ్మారు. మిర్యాలగూడకు చెందిన మేకల శ్రీను, దామరచర్ల మండలం తాళ్ల వీరప్ప గూడెం గ్రామానికి చెందిన పెండెం భాస్కర్, సాత్ తండా చెందిన గుగులోతు రఘు, దుబ్బ తండాకు చెందిన కొర్ర శివ, తాళ్లవీరప్పగూడెం గ్రామానికి చెందిన చెన్న బోయిన నాగయ్య, సాత్ తండాకు చెందిన గుగులోతు రాముడు, మిర్యాలగూడ పట్టణానికి చెందిన బత్తుల జానకి రాములు, పగడాల బాలరాజులు ముఠా సభ్యులుగా ఏర్పడి రెండేండ్లుగా దొంగతనానికి పాల్పడుతున్నట్లు తెలిపారు.

## భద్రాద్రి వద్ద కొనసాగుతున్న ఉధృతి

### అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి

**భద్రాచలం,సెప్టెంబర్11:** భద్రాచలం వద్ద గోదావరి నదికి రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఇక్కడి వరద ఉద్ధృతిని పరిశీలించారు. విస్తా కాంప్లెక్స్ వద్ద మురుగునీరు బయటకు తోడే పక్రియ, గోదావరి కరకట్ట వద్ద వరద ఉద్ధృతి, కొత్త కరకట్ట నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో నీటి పారుదల, పంచాయతీ, ఆర్అండ్‌బీ, అగ్రికల్చర్, విద్యుత్, వైద్య శాఖల అధికారులతో సమీక్షించారు. వరదల కారణంగా ఎదురయ్యే సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కూలిపోయిన విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. గోదావరిలో నీటి ప్రవాహం 50 అడుగులు దాటి ప్రవహిస్తున్నందున ఎప్పటికప్పుడు వరద ఉద్ధృతిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. అంతకంతకూ వరద ఉధృతి పెరుగుతోంది. కాగా భద్రాచలం వద్ద మంగళవారం సాయంత్రం 48 అడుగులుగా ఉన్న నీటిమట్టం.. ఇవాళ ఉదయానికి గరిష్టంగా 50.6 అడుగులకు చేరింది. దీంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగిస్తున్నారు. 50.6 అడుగులకు నీటిమట్టం చేరిన తర్వాత వరద ఉధృతి క్రమేపీ తగ్గుముఖం పట్టింది.

## కోచింగ్ సెంటర్ల నిర్వహణలో మార్గదర్శకాలు

### చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం

**హైదరాబాద్,సెప్టెంబర్11:** తెలంగాణలో విద్యా వ్యవస్థపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం బుధవారం సమావేశమైంది. మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థలో తేవాల్సిన సంస్కరణలపై ఉపసంఘం చర్చించింది. కోచింగ్ సెంటర్ల నిర్వహణలో పాటించాల్సిన మార్గదర్శకాలపై కూడా చర్చ జరిగింది. కేంద్ర మార్గదర్శకాలు రాష్ట్రంలో అమలు కావట్లేదని కేంద్రం ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు అమలు చేయాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని కోచింగ్ సెంటర్లలో కేంద్ర మార్గదర్శకాలను అమలు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది.

## వైద్యురాలిపై రోగి బంధువు దాడి

**హైదరాబాద్,సెప్టెంబర్11:** సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై దాడి జరిగింది. ఎమ్జర్గ÷న్సీ వార్డులో మహిళా జూనియర్ డాక్టర్‌పై రోగి సహాయకుడు దాడికి పాల్పడ్డాడు. అప్రాన్ లాగి, దాడి చేయడంతో అతడి బారి నుంచి ఇతర సిబ్బంది డాక్టర్‌ను కాపాడారు. డాక్టర్‌పై దాడికి పాల్పడిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాలో స్పష్టంగా రికార్డు అయ్యాయి. పోలీసులు వెంటనే నిందితుడ్ని అదుపులోకి తీసుకుని చిలకలగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.